తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT

## సంక్రాంతికి వస్తున్నాం'పై మహేష్ బాబు రివ్యూ



పెద్దోడు సినిమాపై చిన్నోడి రివ్యూ వచ్చేసింది. అర్థం కాలేదా.. 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' సినిమాలో పెద్దోడుగా విక్టరీ వెంకటేష్, చిన్నోడుగా సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన విషయం తెలిసిందే. అప్పటి నుండి వీరిద్దరిని కలిపి ఏదైనా విషయం చెప్పాల్సి వస్తే.. అంతా పెద్దోడు, చిన్నోడు అనే సంభోదిస్తున్నారు. అందుకే అంది పెద్దోడి సినిమాపై చిన్నోడు రివ్యూ ఇచ్చాడని. విక్టరీ వెంకటేష్ ఈ సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో థియేటర్లలోకి వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా చూసిన చిన్నోడు మహేష్ బాబు.. సోషల్ మీడియా వేదికగా పెద్దోడి సినిమా ఎలా ఉందో చెబుతూ.. అందులో నటించిన వారందరికీ అభినందనలు

సంపుటి 1 సంచిక :162 ఎడిటర్: దాస శ్రీనివాస్ ప్రచురణ: హైదరాబాద్ గురువారం 16-01-2025 వెల: 5/రూ.

# పందేల జాతర



**తెలంగాణ ఆంధ్ర బ్యూరో, జనవరి 15 (డైలీ రిపోర్ట్)**

మూడు రోజులు... పందల బరులు.... సుమారు రూ.రెండు వేల కోట్ల పందేలు! ఇందులో భోగిరోజు రూ.350 కోట్లు. సంక్రాంతి పండగ సందడిని డబుల్ చేస్తూ రెండోరోజు దాదాపు రూ. 600 కోట్లు... ఇక.. కనుమ రోజు ఏకంగా వెయ్యి కోట్లు....! ఇటు కోనసీమ నుంచి అటు రాయలసీమ వరకు సంక్రాంతి కోడి జైత్రయాత్ర ఇలా అప్రతిహతంగా సాగింది. పశ్చిమగోదావరి జిల్లాలో ఒక్క పందెమే రికార్డుస్థాయిలో రూ. 1.25 కోట్లు పలికింది.

- ఒక్క కనుమనాడే వెయ్యి కోట్లు దాటిన పందెం
- కోనసీమ నుంచి రాయలసీమ దాకా ఒకే జోరు
- పెద్ద బరుల్లో సందడి చేసిన సంక్రాంతి కోడి
- రూ. కోట్లలో పందేలు.. భారీగా ఆఫర్లు
- విజేతలకు థార్ జీపు, యాక్టివాలు, బుల్లెట్లు
- 'పశ్చిమ'లో ఒక్క పందేనికే రూ.1.25 కోట్లు
- గోదావరి జిల్లాల్లో జబర్దస్త్ బృందాల హడావుడి

పండగ పందేలు జాతరను తలపించాయి. ఎక్కడికక్కడ షామియానాలు, కుర్చీలు, ఎల్ఈడీ స్క్రీన్లలో ప్రత్యక్ష ప్రసారాలు, వీటికి కామెంట్రీలు ఏర్పాటు చేసి స్టేడియం తరహాలో బరులను నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ, కోనసీమలను కలుపుకొని పందేలు రూ.500కోట్లు దాటేశాయి. బరుల్లో కోడిపందేలతో సమానంగా గుండాట భారీగా జరిగింది. ఎక్కడా పోలీసుల జాడ లేకపోవడంతో పందెంరాయుళ్లు, గుండాట వ్యాపారులు చెలరేగిపోయారు. అడ్డూఅదుపు లేకుండా రేయింబవళ్లు రెచ్చిపోయారు. మొత్తం పందేల్లో సగానికిపైగా గుండాటదే కావడం విశేషం. ప్రధానంగా కాకినాడ జిల్లాలో మూడురోజుల్లో రూ.250కోట్లకుపైగా పందేలు జరిగాయి. తూర్పుగోదావరి జిల్లాలో రూ.150కోట్లు, కోనసీమ జిల్లాలో రూ.100కోట్లుకుపైగా పందేలు, గుండాట వ్యాపారం జరిగింది. వెరసి మొత్తం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంతా కలిపి 1500కిపైగా బరుల్లో పందేలు జరిగాయి

